## డిజిటల్ అరెస్ట్ కేసులో

# ఇద్దరు నిందితులు అరెస్ట్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): డిజిటల్ అరెస్ట్ కేసులో మరో ఇద్దరు నిందితులను సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం...82ఏళ్ళ వయస్సుగల ఒక ప్రభుత్వ రిటైర్డ్ ఇంజినీర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి తాము ఎస్‌బీఐ నుంచి మాట్లాడుతున్నట్లు చెప్పి, ' నీ పైన యాంటి మనీ లాండరింగ్ కేసు నమోదైంది, ఇదిగో ముంబై సైబర్‌క్రైమ్ ఆఫీసర్‌తో మాట్లాడండి...' అంటూ మరో వ్యక్తితో వాట్సాప్ కాల్ మాట్లాడించారు. ఈ క్రమంలో అవతలి వ్యక్తి మాట్లాడుతూ 'మీ ఆధార్ కార్డు వివరాలతో పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ జరిగిందంటూ బెదిరించాడు. ఈ క్రమంలో తీవ్రవత్తిడికి గురైన బాధితుడు చేసేది లేక దుండగులు సూచించిన పలు బ్యాంకు ఖాతాలకు రూ1.38కోట్లు పంపించాడు. అనంతరం మోసాన్ని గ్రహించిన బాధితుడు సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. డిజిటల్ అరెస్ట్‌కు పాల్పడిన వారు తమిళనాడుకు చెందిన సచిన్, ముత్తుకుమార్, సలీమ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులుగా వ్యవహరిస్తూ బాధితులను భయభ్రాంతులకు గురిచేసి, వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులను బ్యాంకు ఖాతాల ద్వారా మార్పిడి చేయించుకుంటున్నట్లు గుర్తించారు. అంతే కాకుండా నిందితులకు బ్యాంకు ఖాతాల వివరాలను అందిస్తున్న తమిళనాడుకు చెందిన సంకర్ గణేష్(46), అతడి అనుచరుడు ఎలన్‌ఛేజియన్ సత్యవేల్(45)ను గుర్తించిన పోలీసులు ఈనెల 18న వారిని తమిళనాడులో అరెస్టు చేసి, నగరానికి తీసుకువచ్చారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన జెస్మిన్ మండల్, సచిన్, ముత్తు కుమార్, సలీమ్‌ల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**వ్యక్తిగత సమాచారం ఇవ్వద్దు:**

గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ లేదా వాట్సాప్ కాల్‌ద్వారా కాల్ చేసి ఆధార్‌నెంబర్ లేదా ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఇవ్వవద్దని సైబరబాబాద్ సైబర్‌క్రైడ్ పోలీసులు సూచిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు వివిధ రకాల దర్యాప్తు సంస్థల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి ఉచ్చులో పడకుండా జాగ్రతగా ఉండాలని, ఎవరైన ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఫోన్ కట్‌చేసి, 100నెంబర్ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచిస్తున్నారు.

**THE EENADU CO-OPERATIVE URBAN BANK LTD.**
2-57/4/EBANK, 1st Floor, A.K.Plaza, Chandanagar, Serilingampally, Ranga Reddy District, Hyderabad - 500 050. 040-23031824/25,
Mail ID- ecub@eenadubankltd.com, www.eenadubankltd.com

**NOTICE**

Notice is hereby given that the 2nd General Body Meeting of the Members of **The Eenadu Co-operative Urban Bank Ltd**, for the year **2024-25** will be held on 12th March 2025, Wednesday at 4.30 p.m at Hotel Kinara Residency, S.R.Chambers, Beside BSNL Office, Chanda nagar, Hyderabad - 500 050

All the members of the Bank are requested to attend the meeting with their ID card/ Share certificate for identification

// BY ORDER OF BOARD OF DIRECTORS //

PLACE: HYDERABAD Sd/-
DATE : 21/02/2025 Managing Director

- సీసీ కెమెరాలు.. సగమే పనిచేస్తున్నయ్
- బడ్జెట్ లేదు.. నిర్వహణ లేదు
- ఏడాది కాలంగా పట్టించుకున్న నాథుడే లేడు

# నిఘా కళ్లు.. నిర్లక్ష్యపు నీడలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 21(నమస్తే తెలంగాణ): శాంతి భద్రతల పరిరక్షణలో సీసీటీవి కెమెరాల పాత్ర చాలా కీలకం. ఒక్క సీసీటీవి వందమంది పోలీసులతో సమానం. హైదరాబాద్‌లో అంతటి కీలమైన నిఘా కళ్లకు నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. సరైన పర్యవేక్షణ లేక, నిర్వహణ లోపంతో వేలాది కెమెరాలు పనిచేయని పరిస్థితి వచ్చింది.నగర శాంతిభద్రతలకు ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కేసీఆర్ సర్కారు హైదరాబాద్ మహానగరంలో దాదాపు 9 లక్షల వరకు సీసీ కెమరాలను ఏర్పాటు చేయిస్తే.. ప్రస్తుతం వాటిలో సగం కూడా పనిచేయడం లేదు. దీంతో ప్రధాన కూడళ్లలో, కీలకమైన మలుపుల్లో నేర ఘటనలు జరిగినప్పుడు తగిన సాక్ష్యాధారాలే లభించడం లేదు.

**గతమెంతో ఘనం..!**

పారిశ్రామికంగా హైదరాబాద్ నగరం అగ్రభాగాన ఉండాలంటే అందుకోసం శాంతిభద్రతలు పటిష్టంగా ఉండాలన్ని ఉద్దేశంతో గత పదేళ్లలో కేసీఆర్ సర్కారు పోలీసు వ్యవస్థలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. అందులో భాగంగానే 2021 నాటికి దేశంలోనే అత్యధిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించగలిగింది. దాదాపు 9 లక్షలకు పైగా సీసీ కెమెరాలు పనిచేస్తుండేవి. 2022లో ప్రపంచంలోనే సీసీ కెమెరాలు అధికంగా ఉన్న రెండో అతిపెద్ద నగరంగా పేరొందింది. హైదరాబాద్ నగరంలో ని 3 కమిషనరేట్లలో ప్రతీ వెయ్యిమంది ప్రజలకు 30 సీసీ కెమెరాలు ఉండేలా ఏర్పాటు చేయడంతో పాటు చదరపు కిలోమీటర్‌కు 480 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి లండన్, బీజింగ్, న్యూయార్క్ నగరాలను అధిగమించిన సిటీగా ప్రపంచంలోనే భాగ్యనగరం రెండోస్థానాన్ని సంపాదించుకుంది. ఇదంతా గతంలో సాధించిన కీర్తి. ఇప్పుడా పరిస్థితి నుంచి నగరం దిగజారింది.

### 40 శాతం కెమెరాలు పనిచేయడం లేదు!

ప్రస్తుతం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 7 జోన్లలో మొత్తం 71 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. సిబ్బంది కొరతతో శాంతిభద్రతలు, ట్రాఫిక్, నేర పరిశోధనకు సాంకేతిక పరిజ్ఞానంపైనే పోలీసులు ఆధారపడుతున్నారు. గతంలో కార్పొరేట్ సామాజికబాధ్యత, సేఫ్‌సిటీ ప్రాజెక్ట్ వంటి వాటితో సిసి కెమెరాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. దీంతో సిటీలో అపార్ట్‌మెంట్లు, దుకాణదారులు, వ్యాపారులు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాలు, కొందరు వ్యక్తిగతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్టేషన్ల పరిధిలో అధికారికంగా 1.79లక్షల సీసీ కెమెరాలు ఉన్నాయి. ప్రస్తుతం మహానగరంలో చాలా చోట్ల సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. హైదరాబాద్‌లో ప్రధాన సర్కిళ్లతో పాటు చాలా ప్రాంతాల్లో దాదాపు 40శాతం కెమెరాలు పనిచేయడం లేదని అధికారులే స్వయంగా చెబుతున్నారు. ఉన్న కెమెరాలు పనిచేయక. పనిచేసే కెమెరాల నిర్వహణ సరిగా లేక.. కేసుల ఛేదనలో పోలీసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో చిల్డ్రన్స్ ప్లే ఏరియాను ప్రారంభిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

## పోలీసుల సేవలను విస్తృతం చేస్తాం

**సైబరాబాద్ సీపీ అవినాష్‌మహంతి**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 21:సామాన్య ప్రజలకు పోలీసుల సేవలను మరింత విస్తృతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి అన్నారు. శుక్రవారం బాలనగర్ డీసీపీ జోన్‌లోని జీడిమెట్ల డివిజన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ ప్లే ఏరియా, చిన్నపిల్లలకు పాలు ఇచ్చే గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలు, ముఖ్యంగా మహిళలు తమ పిల్లలతో పోలీస్ స్టేషన్లకు వస్తారని అలాంటి వారికోసం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిలో భాగంగా చిన్నారులు ఆడుకునేందుకు ఆట రూములతో పాటు మహిళలు తమ పిల్లలకు ఫీడింగ్ ఇచ్చేందుకు ప్రత్యేక రూములను ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా కొత్త చట్టాల పై సామాన్య ప్రజలకు తెలియజేస్తూ వారికి సకాలంలో న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సైబరాబాద్ పీఎస్ పరిధిలో ఇలాంటి వాటిని మరింత విస్తృతం చేసి పోలీసులకు ప్రజలతో స్నేహపూర్వకమైన వాతావరణం తీసుకువచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ జోన్ డీసీపీ సురేశ్ కుమార్, ఏసీపీ హనుమంత్, సీఐ గడ్డం మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీరాయుళ్లపై ఫుడ్ సేఫ్టీ ఉక్కుపాదం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ ) ః నిబంధనలు ఉల్లంఘించిన పలు వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు చర్యలు తీసుకున్నారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం నగరంలోని పలు హోటళ్లు, ఆహార దుకాణాలు, బేకరీ, ఐస్‌క్రీం పార్లర్లపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. జూబ్లీ హిల్స్‌లోని మెక్ డోనాల్డ్ బేకరీ, రాఘవేంద్ర ఉడుపి హోటల్, ఖైరతాబాద్‌లోని క్షేత్రం, శివ టిఫిన్స్, కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్‌లో ఫుడ్ జాట్‌లెట్స్, నాంపల్లిలో డస్కు ఫాల్ ఫిజ్జా, కల్కి కిరాణా స్టోర్స్, వెల్లంకి ఫుడ్స్, మాదాపూర్‌లోని బేక్ బాక్స్, టన్ కాఫీ, అహోబిలం సెంట్రల్ కిచెన్‌లలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదని లోపాలను గుర్తించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు నోటీసులు జారీ చేశారు. ల్యాబ్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## బోర్డు తిప్పేసిన ఐటీ కంపెనీ

మాదాపూర్, ఫిబ్రవరి 21: నిరుద్యోగుల నుంచి లక్షలు వసూలు చేసిన ఓ ఐటీ కంపెనీ బోర్డు తిప్పేసింది. ఈ ఘటన శుక్రవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితులు, పోలీసుల వివరాల ప్రకారం.. మాదాపూర్ లోని పత్రికానగర్ లో ప్రొటెక్ హై పేరుతో ఓ కంపెనీ కన్సల్టెన్సీ సేవలను ప్రారంభించింది. ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి నుంచి రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేసింది. తొమ్మిది నెలలు పని చేయించుకొని వారికి మూడు నెలలు మాత్రమే జీతాలు చెల్లించింది. ఇదేం అన్యాయమని ఉద్యోగులు మేనేజ్‌మెంట్‌ను నిలదీయగా కంపెనీకి ప్రాజెక్టులు రావడం లేదని.. సర్వీసు సర్టిఫికెట్ ఇచ్చి చేతులు దులుపుకుంది. మోసపోయామని గుర్తించిన ఉద్యోగులు తమకు న్యాయం చేయాలని కోరుతూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఫాల్కన్ కేసులో మరో నిందితురాలు అరెస్ట్

**ప్రధాన నిందితుల కోసం కొనసాగుతున్న ఈఒడబ్ల్యూ పోలీసుల వేట**

సిటీబ్యూరో, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): తక్కువ సమయంలో అత్యధిక రాబడి అంటూ రూ.850కోట్ల మోసానికి పాల్పడిన 'ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రై.లి' కేసులో మరో నిందితురాలిని సైబరాబాద్ ఈఒడబ్ల్యూ పోలీసులు అరెస్టు చేశారు. తమ కంపెనీలో డిపాజిట్లు పెడితే స్వల్పకాలంలోనే అధిక రాబడి ఇస్తామంటూ నమ్మించి 6979మందిని నుంచి రూ.850కోట్లు వసూలు చేసి, బిచాణ ఎత్తేసిన కేసులో ఇప్పటికే ఇద్దరిని అరెస్టు చేసిన ఈఒడబ్ల్యూ పోలీసులు తాజాగా ఫాల్కాన్ క్యాపిటల్ వెంచర్స్‌లో ఎగ్జిక్యూటివ్ మేనేజర్‌గా పనిచేస్తూ జరిగిన మోసాలకు పరోక్షంగా సహకరించిన అనితారాణిని అరెస్టు చేశారు. ప్రధాన నిందితులైన అమర్‌దీప్ కుమార్, అతడి భార్య సహా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా వ్యహరించిన ఆర్యన్‌సింగ్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా వ్యవహరించిన యోగేందర్‌సింగ్‌ల కోసం వేట కొనసాగిస్తున్నారు. అయితే నిందితులు దుబాయ్‌లో తలదాచుకున్నట్లు వచ్చిన సమాచారంపై కూడా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు సమాచారం. కాగా త్వరలోనే కేసును చేధించి, బాధితులకు న్యాయం చేస్తామంటూ ఈఒడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ తెలిపారు. తక్కువ కాలంలో అత్యధిక రాబడి వస్తుందనేటటు వంటి ప్రకటనలకు ప్రజలు మోసపోవద్దని సూచించారు. చాలా మంది దురాశతో కష్టార్జితం మొత్తం పోగొట్టుకుంటున్నట్లు డీసీపీ తెలిపారు. ఈ కేసులో ఒక వైద్యురాలు రూ.5కోట్లు పోగొట్టుకున్నట్లు తెలిసింది.

## లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన బాలుడు

**రక్షించిన హైడ్రా, డీఆర్ఎఫ్ బృందాలు**

సిటీబ్యూరో/మెహదీపట్నం, ఫిబ్రవరి 21(నమస్తే తెలంగాణ): లిఫ్ట్, స్లాబ్‌కు మధ్య ఇరుకున్న ఆరేండ్ల బాలుడిని హైడ్రా, డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. మాసబ్ ట్యాంక్‌లోని శాంతి నగర్ మఫర్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్‌లో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో లిఫ్ట్ డోర్, గోడకు మధ్య ఆరేండ్ల ఆర్నవ్ ఇరుక్కున్నాడు. ఇది గమనించి న అపార్ట్‌మెంట్ వాసులు హైడ్రాకు ఫిర్యాదు చేయగా.. డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. ముందుగా లిఫ్ట్ ఆపరేట్ చేయకుండా విద్యుత్ కనెక్షన్ తొలగించారు. లిఫ్ట్ ప్రేమ్‌తో పాటు స్లాబ్ కట్ చేసి బాలుడిని బయటికి తీశారు. అనంతరం వైద్యశాలకు తరలించారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ యజ్ఞ నారాయణ, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ దత్తు ఆధ్వర్యంలో డీఆర్ ఎఫ్ బృందాలు విజయవంతంగా ఆపరేషన్‌ను పూర్తి చేశాయి.

**సకాలంలో స్పందించి ప్రాణాలను నిలబెట్టిన డాక్టర్లు..**

లిఫ్ట్‌లో ఇరుక్కున్న బాలుడిని బయటికి తీసిన వెంటనే 108కు పోలీసులు సమాచారం అందించి నిలోఫర్‌కు తరలించారు. అక్కడి డాక్టర్లు మెరుగైన వైద్యం అందించి బాలుడి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది, డాక్టర్లను ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్ అభినందించారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**PEST CONTROL**

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-329208

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

**OLD AGE HOME**

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

**TOURS & TRAVELS**

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ధ్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); షిర్డీ: 14రో, 29యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 29యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847. NT-327495

**WATER PROOFING**

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, బెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

**PLOT FOR SALE**

★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్.6304274859. NT-326649

**PLOT FOR SALE**

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర।। 9396882299. NT-329051

★ఘట్‌కేసర్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద ఉన్న ఔషాపూర్ వద్ద HMDA Plots గజం: 15,500/- రూ.లకే 80% లోన్‌తో కలవు. కొండమడుగులో HMDA Plots గజం: 11,999/- రూ.లకే. Ph: 9704695889. NT-330555

★రాయగిరి కమాన్ దగ్గరలో వనమాలి టౌన్‌షిప్‌లో 133 Sq.yds., E/F ప్లాట్, 30 Ft. Road, LRS Rs. 1,000/- Paid, గజం: 6,000/-. Ph: 8897542838. NT-1783

**FLAT FOR SALE**

★Ready to move 3BHK Luxury Flat (2410 Sft.) for Sale Near Begumpet Metro Station. Ph: 9866288169. NT-8983

**WANTED**

★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329207

★ఇస్మాయిల్‌ఖాన్‌పేట కంది దగ్గర హెచ్ఎండి, రేరా అప్రూవల్ ఓపెన్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. మంచి ఇన్సెంటివ్స్ కలవు. Ph: 7095335588. NT-329044

★Rs. 10,000/- PM శాలరీ, వాహ్మన్ Cum సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం।।లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605. NT-329061

★SAGE SCHOOL (CBSE Nursery to XI), Uppal Road, Medipally, Requires Experienced Student Counselors, Librarian, Passionate Teachers for all Classes & Subjects including Pre-Primary, Art, Computer, Financial Literacy, Entrepreneurship. Attractive Salary. Walk-in-interview from 23/02/25 to 25/02/25 from (9 am to 3 pm). Ph: 9010802229, hr@sageschool.edu.in NT-327036

**WANTED SECURITY GUARDS**

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + Food + వసతి. స్టేషన్ (లేదా) గ్రామ సర్పంచి నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J. మూర్తి, 9849079995, 9848503670. NT-327487

**BUSINESS OFFER**

★పెట్టుబడి కావలెను: స్వీట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో పెట్టుబడి పెట్టుటకు పార్టనర్స్ కావలెను. మంచి రిటర్న్స్ లభించును. Ph: 6309247558. NT-330571

**MULTIPLE EARNINGS**

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

**CHANGE OF NAME**

★I, SUKKA SHAILESH NARSIMHA, S/o. Sukka Narsimha, Age: 30 Years, Address: 201 Bhargavi Towers, Judges Colony, Road No. 6, Mansoorabad, Hyderabad-500 070, has Changed My Name from SUKKA SHAILESH NARSIMHA to SUKKA SHAILESH vide Affidavit Number 39AA706379, Dated 06-02-2025 before Notary by K.Yadavreddy. NT-43700

★I, BADHA CHANDRA SHEKAR, S/o. Bada Balaiah, R/o. H.No. 13-4-561/29/A/1, New Ganga Nagar, Shanthi Nikethan High School, Jiyaguda, Puranapool, Asif Nagar, Karwan Sahu, Hyderabad-500 006, Telangana, have Changed My Name as BADA CHANDRA SHEKAR. NT-327037

★I, CHOWDAM SUDHA MANI, W/o. Barrenkala V Naga Hussain Basu, R/o. H.No. 3-5-43, Flat No. 101, Opp. Lane to SBI Bank, Lakshmi Priya Colony, Manikonda. After My Marriage My Name Changed as "BARRENKALA SUDHA MANI". But, I want New Name Changed as "CHOWDAM SUDHA MANI" for all future purposes. NT-327494

★I, BARIGALA ANIL KUMAR, S/o. Barigala Yadagiri, R/o. H.No. 10-44/2/1, Sathireddy Nagar, Malkajgiri, T.S. I have Changed My Daughter Name from AMULYA PRINCY to AMULYA. NT-Giridhar

**LOST**

★PK PRASHANTH KUMAR, S/o. P Anandam bearing with Passport Number R5291677, shifting House from Amberpet to Nagole on 22 March, 2021 missed My Passport on the way. If anyone find it, please let me know My Phone Number 9494265401. NT-Jella

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

# స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేస్తే లాభాలొస్తాయంటూ..

సిటీబ్యూరో, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేస్తే మంచి లాభాలొస్తాయని నమ్మించిన సైబర్‌నేరగాళ్లు ఒక డెంటల్ టెక్నీషియన్‌కు రూ. 7 లక్షలు టోకరా వేశారు. బాలాపూర్, ఎర్రకుంటకు చెందిన బాధితుడి వాట్సాఫ్‌కు గుర్తుతెలియని నెంబర్ నుంచి స్టాక్ మార్కెట్‌కు సంబంధించిన ఒక మేసేజ్ వచ్చింది. ఆ తరువాత హెచ్ 1111-ఎస్ ఫేస్ 7 లే అవుట్ వాట్సాఫ్ గ్రూప్‌లో చేరాలంటూ సూచించడంతో బాధితుడు అందులో చేరాడు. అందులో స్టాక్స్‌లో పెట్టుబడి పెడితే లాభాలు ఎలా వస్తున్నాయనే విషయంపై పలువురు చర్చించుకుంటూ మాకు లాభాలొచ్చాయి, మాకు వచ్చాయంటూ డిస్కస్ చేశారు. ఇంతలోనే నియతి కండెల్‌వాల్ పేరుతో 'ఎస్ సెక్యూరిటీస్ ప్రైవేట్ గ్రూప్-5158' అనే మరో గ్రూప్‌లోకి బాధితుడిని అహ్వానించారు. అక్కడ స్పెషల్‌గా ఏ కంపెనీలో పెట్టుబడి పెడితే ఎంత లాభం వస్తుంది. సెబీ రిజిస్టార్ కంపెనీల గూర్చి వివరించడంతో బాధితుడు వాళ్లు చెప్పే మాటలు నమ్మాడు. దీంతో ఒక యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి, దాని ద్వారా మొదట కొంత డబ్బు ఇన్వెస్ట్ చేయించారు, మొదట కొన్ని లాభాలు చూపించారు. ఆ తరువాత నమ్మకం కుదిరిన తరువాత ఐపీఓలలో పెట్టుబడులు పెట్టాడు. బాధితుడు అప్పటికే రూ.7 లక్షలు పెట్టుబడి పెట్టాడు, వచ్చిన లాభాలు విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నించడంతో, 20 శాతం కమిషన్ చెల్లిస్తేనే పెట్టిన పెట్టుబడి, లాభాలు విత్ డ్రా చేసుకునే అవకాశముంటుందని సైబర్‌నేరగాళ్లు చెప్పారు. దీంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేపట్టారు.

# భార్య ఉండగానే మరో మహిళతో..

**రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న భార్య**

ఉస్మానియా యూనివర్సిటీ: మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న జీహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్ జానకీరామ్‌ను అతడి భార్య శుక్రవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. జానకీరామ్ తో పాటు సదరు మహిళను బంధువులు చితకబాదారు. పోలీసులు, బాధితురాలి వివరాల ప్రకారం.. జీహెచ్ఎంసీలో అడ్మిన్ విభాగంలో జాయింట్ కమిషనర్ గా పనిచేస్తున్న జానకీరామ్ గత కొంతకాలంగా విధి నిర్వహణ అని చెబుతూ ఇంటి నుంచి వెళ్తూ సరిగా ఇంటికి రావడం లేదు. దాంతోపాటు ఫోన్లు సైతం ఎక్కువగా మాట్లాడుతుండడంతో భార్యకు అనుమానం వచ్చింది. దీంతో భర్తపై నిఘా పెట్టిన ఆమె.. వారసిగూడలో ఒక అపార్ట్‌మెంట్లో తనకన్నా 20 ఏళ్ల వయసు తక్కువగా ఉన్న మహిళతో జానకీరామ్ కలిసి ఉన్నట్లు గుర్తించింది. శుక్రవారం ఉదయం ఆ అపార్ట్‌మెంట్ కు బంధువులతో కలిసి వెళ్లిన ఆమె ఆ ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. కాగా జానకీరామ్ ఎక్కడ పనిచేసినా అక్కడ ఆఫీసులో ఉన్న అమ్మాయిలతో వివాహేతర సంబంధాలు పెట్టుకుంటారని ఆయన సతీమణి ఆరోపించారు. గతంలో పలుమార్లు తాను వారిని పట్టుకున్నట్లు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భార్య పై గతంలో జానకిరామ్ హత్యాయత్నం చేశాడన్న అభియోగాలు ఉన్నాయి. జానకీరామ్ తో పాటు అతడి కుటుంబ సభ్యులు ఆమెను నిత్యం శారీరకంగా, మానసికంగా వేధిస్తుండేవారు. జానకీరామ్ ఈ క్రమంలో మరో మహిళను వివాహం చేసుకున్నాడు. జానకీరామ్, మరో మహిళ వారాసిగూడలోని శ్రీనివాస్ నగర్ లో